TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 02 సోమవారం, జనవరి 26, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

## మున్సిపల్ ఎన్నికల వేళ అనూహ్య నిర్ణయం

### తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారు తున్నా యి. సీఎం రేవంత్ ఇప్పటికే మంత్రులకు జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు బాధ్యతలను అప్పగించారు. జిల్లాల పర్యటనలకు సిద్దం అయ్యారు. బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్ లు హైదరాబాద్ లో మకాం వేసి మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ ని సమాయత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పురపోరులో సత్తా చాటాలని భావిస్తో ంది.మున్సిపల్ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొద లైంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. పార్టీలు సైతం కార్యాచరణ వేగవంతం చేసాయి. నేరుగా సీఎం రేవంత్ మున్సిపల్ ఎన్నికల కోసం జిల్లాల వారీగా కసరత్తు చేస్తున్నారు. అభ్యర్థుల ఖరారు నుంచి గెలుపు వరకు మంత్రులకు బాధ్యతలను సీఎం అప్పగించారు. జిల్లా పర్యటనల్లో వరాలు ప్రకటిస్తున్నారు. అటు పార్టీ హైకమాండ్ సైతం ఈ పుర పోరును సీరియస్ గా తీసుకుంది. ఈ ఫలితాలు మంత్రుల సమర్థతకు పరీక్షగా మారనున్నాయి. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఈ ఫలితాలు కీలకంగా మారనున్నాయి. కాగా, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ ఎస్.. బీజేపీ సైతం ఈ ఎన్నికల కోసం తమ వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఇందు కోసం తాజాగా మాజీ సీఎం కేసీఆర్ తో కేటీఆర్ సమావేశం అయ్యారు.కీలక నిర్ణయాలు కేసీఆర్ సూచనల మేరకు కేటీఆర్, హరీష్ మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను స్వీకరించారు. తాజాగా...మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ఇన్‌ఛార్జులను నియమించింది. ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వారీగా సమన్వయ కర్తల జాబితాను ప్రకటిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## జల సంకల్పానికి మోదీ సలాం



**అనంతపురం :** కరవుతో కుంగిపోయిన ప్రాంతాల్లో కూడా... ప్రజల సంకల్పం ఉంటే మార్పు సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యను తట్టుకుని నిలబడేందుకు చేపట్టిన స్వచ్ఛంద ప్రయత్నాలను ఆయన హృదయపూర్వకంగా ప్రశంసించారు. ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు.వర్షపాతం తీవ్రంగా తగ్గిపోవడంతో అనంతపురం ప్రాంతంలో నీటి ఎద్దడి సాధారణ సమస్యగా మారిందని ప్రధాని గుర్తు చేశారు. అయితే, ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అక్కడి ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు పది కంటే ఎక్కువ చెరువులు, పేర్కొన్నారు.

## మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్.. జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం



**న్యూఢిల్లీ:** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రేపు(సోమవారం) జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, పొందుపరిచి ఉన్నాయని అన్నారు.

## ఏదులాపురానికి 'ఆదర్శ' హంగులు

### రూ. 1.32 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం
### ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
### లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ప్రాధాన్యం



**ఏదులాపురం :** ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని వసతులతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పట్టణంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.





**ఏప్రిల్ నుంచి మరో విడత ఇండ్లు**

పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. "ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రాజకీయాలకు తావులేకుండా, కేవలం అర్హతే ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు వివరించారు.

**మౌలిక వసతులే లక్ష్యం**

పట్టణంలోని వివిధ వార్డుల్లో సుమారు రూ. 1.32 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. చైతన్య నగర్, ఆర్ఎస్ నగర్, కేబీఆర్ నగర్, తెల్దారుపల్లి ప్రాంతాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండేళ్లలో ఏదులాపురం పరిధిలో రూ. 57 కోట్లతో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు వెల్లడించారు. జంక్షన్ల అభివృద్ధి ద్వారా పట్టణ ముఖచిత్రాన్ని మారుస్తామని భరోసా ఇచ్చారు.

**మహిళా సాధికారతకు ప్రాధాన్యం**

'ఇందిరా మహిళా శక్తి'లో భాగంగా ఆర్ఎస్ నగర్‌లో 37 మంది ముస్లిం మైనారిటీ మహిళలకు మంత్రి కుట్టు మిషన్లను అందజేశారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల సంక్షేమం కోసం గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచినట్లు గుర్తుచేశారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు పేదల జీవన ప్రమాణాలను పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏదులాపురాన్ని రోడ్లు, డ్రైన్లు, పార్కులతో కూడిన 'రోల్ మోడల్' పట్టణంగా మార్చే బాధ్యతను తానే తీసుకుంటున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు.

## మందు బాబులకు అలర్ట్
## వైన్స్, బార్లు బంద్



**న్యూఢిల్లీ:** మద్యం ప్రియులకు అలర్ట్. దేశ గణతంత్ర వేడుకల సందర్భంగా జనవరి 26న మద్యం విక్రయాలకు పూర్తిస్థాయి బ్రేక్ పడనుంది. జాతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం రేపటి రోజును డ్రై డేగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో వైన్ షాపులు లిక్కర్ దుకాణాలు, బార్లు పూర్తిగా మూత పడనున్నాయి. ప్రజా శాంతి భద్రతలు, వేడుకల నిర్వహణ సజావుగా సాగాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.రిపబ్లిక్ డే రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్సైజ్ శాఖ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వైన్ షాపుల యజమానులు వినియోగదారులకు సమాచారం అందిస్తూ షాపుల వద్ద నోటీసులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి సంవత్సరం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రోజుల్లో మద్యం అమ్మకాలను నిలిపివేయడం పరిపాటిగా కొనసాగుతోంది. గణతంత్ర దినోత్సవంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి సందర్భాల్లో కూడా ఇదే విధమైన ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ నిర్ణయంతో ఒక్కరోజు పాటు మద్యం విక్రయాలకు విరామం లభించనుంది.డ్రై డే ముగిసిన అనంతరం జనవరి 27 నుంచి సాధారణంగా మద్యం విక్రయాలు పునఃప్రారంభం కానున్నాయి.

## ఏపీ ప్రభుత్వ సలహాదారు పదవి, మంతెన అనూహ్య నిర్ణయం



**అమరావతి :** ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం తాజాగా ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ప్రత్యేకంగా ఆశ్రమం నిర్వహణతో పాటుగా ఆరోగ్య పరమైన సూచనలు.. సలహాలు ఇవ్వటం ద్వారా మంతెన ప్రముఖ గుర్తింపు పొందారు. తాజాగా సీఎం చంద్రబాబు తో మంతెన సమావేశమయ్యారు. ఈ సమయంలో ప్రకృతి వైద్య సలహాదారుగా తన బాధ్యతల పైన చర్చించారు. అదే సమయంలో సలహాదారు హోదాలో తన నిర్ణయం ఏంటో వెల్లడించారు. ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనుభవాన్ని వినియోగించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. డాక్టర్ రాజు రెండే ళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానా లపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. మంతెన ఇప్పటికే అమరావతి సమీపంలో మంతెన ఆరోగ్యాలయం పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంతెన సత్యనారాయణ రాజు సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజు కు సూచించారు.

దీనికి స్పందనగా మంతెన తన అభిప్రా యాలను వెల్లడించారు. తాను ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే, హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటా యని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో.. మంతెన తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టిక్కెట్లు, కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని స్పష్టం చేసారు. చివరకు మంతెన అభిప్రాయాలకు ముఖ్యమంత్రి అంగీకరించారు.



# పేద కుటుంబాలకు అండగా ఎం ఎన్ ఆర్



.సంగారెడ్డి,జనవరి 25,మన మహతి న్యూస్: ఎం ఎన్ ఆర్ యువసేన వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి పేద కుటుంబాలకు అండగా నిలిచి, అన్న అంటే నేనున్నానని ఎప్పుడు ఏ సమయంలోనైనా సాయానికి ముందుకు వచి ఆపత్కాలంలో అభాగ్యులకు, పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ సాయం చేస్తూ ఆదుకుంటున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని కడేకర్ లక్ష్మీబాయి భర్త కడేకర్ లక్ష్మణ్ చనిపోయిన విషయాన్ని ఆదివారం నాడు తెలుసుకొని నరేందర్ రెడ్డి గారు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.. ఆయనతోపాటు మండలి తులసీదాస్, ఆకుల ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్ యాదవ్, కర్ణాకర్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, హరీష్, అజార్, జాంగిర్, నిశాంక్, అశోక్, యాదగిరి, సురేష్, దినేష్, రాజేందర్, అనిల్, డిగంబర్, యువరాజ్, శుభమ్, కిషన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్కూల్ టీచర్ Bhukya Gowthami సస్పెన్షన్

**ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖాధికారి**

**ఖమ్మం డీఈవో కార్యాలయంలో ఇద్దరికి మెమోలు**

విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండటం, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రమోషన్లు చేయ దంతో పాటు పాఠశాల సమయంలో రీల్స్ చేయడంతో పలుమార్లు ఉన్నతా ధికారులు హెచ్చరించారు. అయినా ఆ ఉపాధ్యాయురాలు తన తీరు మార్చుకోకపోవడంతో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దీనికి సంబంధించిన వివరాలివీ.. ఖమ్మం మామిళ్లగుడెం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బానోత్ గౌతమి కొన్ని నెలలుగా నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాల అడ్మిషన్లకు సంబంధించిన ప్రమోషన్లు చేస్తూ.. తన ప్రభుత్వ పాఠశాల విధులను నిర్లక్ష్యం చేస్తోంది. అలాగే పాఠశాల సమయంలో రీల్స్ చేస్తూ సమయం వృథా చేస్తోందనే అంశాలపై గతంలో పలు మార్లు హెచ్చరించినా తన తీరు




మార్చుకోకపోవడంతో గురువారం ఆమెను సస్పెండ్ చేశామని డీఈవో తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కేవలం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాడు అందించాలని, విధినిర్వ హణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే డీఈవో కార్యాలయంలో మరో ఇద్దరు సిబ్బందికి మెమోలు జారీ చేశారు. ఒకరు సమయం పాటించకుండా మధ్యాహ్నమే ఇంటికి వెళ్లడం, మరొకరు ఫైల్స్ ఆలస్యం చేస్తూ డీఈవో టేబుల్ పై ఉన్నాయంటూ అబద్ధాలు చెబుతుండ టంతో మెమో జారీ చేసినట్లు డీఈవో తెలిపారు. కార్యాలయ సిబ్బంది కార్యాలయ సమయపాలన పాటించాలని, అంకితభావంతో పని చేసి ఫైల్స్ అందించాలని డీఈవో సిబ్బందికి సూచించారు. లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వారిని హెచ్చరించారు.

# కుషాయిగూడలో 77వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

**- బస్ స్టాప్ ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**- భారీగా తరలిరావాలని వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు**

మన మహతి / మేడ్చల్ జిల్లా కుషాయిగూడ, జనవరి 25 ప్రతినిధిభారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, సోమవారం (జనవరి 26న) కుషాయిగూడలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమ వివరాలు:కుషాయిగూడ బస్ స్టాప్ ప్రాంగణంలో సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి. కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు విద్యార్థులచే దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఐక్యతను చాటుదాం:ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మన హక్కులను, బాధ్యతలను గుర్తుచేసుకునే ఈ పవిత్ర దినాన కుషాయిగూడ గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దేశభక్తిని చాటిచెబుతూ ఈ వేడుకను విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతీయ పండుగ నిర్వహణకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు వెల్లడించారు.

# ముడుమాల గ్రామంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా

మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. ముడుమాల గ్రామంలో.జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిబ్బంది,గ్రామ ప్రజలు,రాజకీయ నాయకులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు పై అవగాహన కల్పించి ఓటరు ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్,ఉపాధ్యాయుడు రవికుమార్, వార్డు సభ్యుడు తాయప్ప,జిపిఓ సునీత,బి ఎల్ ఓలు కవిత,సునీత, వెంకటేశ్వరమ్మ,రాజకీయ పార్టీ నాయకులు దండు రాఘవేంద్ర,నరేందర్,శివ హన్మంతు,ంంగప్ప,సిబ్బంది మహాదేవ,భీరప్ప,శిరీష,విద్యార్థులు పాల్గొన్నారు.



# మక్తల్ పట్టణంలో 16.వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మినీ స్టేడియం నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మక్తల్ : పల్లెటూర్లలో సామాన్య ప్రజలు సైతం 90 శాతం వరకు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, అయితే పట్టణాల్లో నివసిస్తున్న చదువుకున్న వర్గం ఓటు హక్కును వినియోగించుకోవడంలో అనాసక్తి చూపడం సరైన పద్ధతి కాదని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిఅన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మినీ స్టేడియం నుంచి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని ప్రారంభించారు. ఓటు విలువపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, యువత "మన ఓటు మన హక్కు" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్లో 70 నుంచి 90 శాతం వరకు పల్లెటూర్లలో



ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అదే ఉత్సాహాన్ని పట్టణాల్లో నివసిస్తున్న విద్యావంతులు చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన ముఖ్యమైన హక్కుల్లో ఓటు హక్కు ఒకటని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించే శక్తి ఓటర్ల చేతుల్లోనే ఉందని మంత్రి గుర్తు చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి, కోళ వెంకటేష్, కట్టా సురేష్,రవికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, సంబంధిత పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నైనిక రజువాను సత్కరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మన మహతి న్యూస్ కొత్తగూడెం కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి కిషన్ రెడ్డికి ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా మొక్కను అందించింది. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోగల కొత్తగూడెం క్లబ్?లో జరిగిన భారతీయ జనతాపార్టీ ఎన్నికల విజయ సంకల్ప సభకు కిషన్?రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు రంగాకిరణ్? సహకారంతో నైనిక రజువా కేంద్ర మంత్రి కిషన్? రెడ్డికి మొక్కను అందచేసి, ప్రకృతి పరిరక్షణ కోసం హరితదీక్ష వ్యవస్థాపకులు,మన్ కీ బాత్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రసంశలు లందుకున్న మొక్కల రాజశేఖర్? ఆధ్వర్యంలో తాను చేస్తున్న కృషిని మంత్రికి తెలియజేసింది. ఈ సందర్భంగా నైనిక రజువా ను కిషన్?రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ముమ్మందు మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేషన్ ఎన్నికల ఇన్?చార్జి మార్తినేని ధర్మారావు, సీనియర్‌నాయకులు విజయ్ చందం రెడ్డి, జివికె. మనోహర్, వాసుదేవరావు, గొడుగు శ్రీధర్, గుంపుల మహేష్? తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ మహాసభల కు బయలుదేరిన.రైతు సంఘం జిల్లా నాయకులు

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా

మక్తల్ నియోజకవర్గం. మాగనూరు మండలం. పుంజనూర్ ఆంజనేయులుసిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూఐద్వ 14వ మహిళ జాతీయ మహాసభలుజనవరి 25 నుండి 28 వరకు హైదరాబాదులో జరుగుతున్నాయి. మొదటి రోజు బహిరంగ సభ మాగనూరు మండలశీ నుండి అధిక సంఖ్యలో మహిళలు బయలుదేరడం జరిగింది. మహిళలు ఉద్దేశించి రైతు సంఘం జిల్లా నాయకులు పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ. మహిళ సమాన హక్కులు, విద్య, బాల్యవివాహాలు అరికట్టడం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వ్యతిరేక చట్టం, అనే ఐపీఎస్ 498 విభాగం తదితరాల సమస్యల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి, కనీస వేతన చట్టం సాధించింది. పని హక్కు ఆహార భద్రత, ప్రజా పంపిణీ వ్యవస్థ పతిష్ట తదితర అంశాలపై వేలాది మంది మహిళలను కూడా గట్టి, హక్కులను సాధించింది. మహిళలను మళ్లీ నాలుగు గోడలకు పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమానం మనువాద విధానాలు ముందుకు తెస్తున్నది. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, హింస సమాజాన్ని సవాల్ చేస్తున్నాయి. మేజర్లైన యువతి, యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు ను కాలరాస్తు, కుల దురహంకార హత్యలు చేస్తున్నారు. పేదరికాన్ని ఆసరా చేసుకుని, అద్దె గర్భాల వ్యాపారం హెచ్చరిల్లుతుంది. పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల విస్తరిస్తున్నాయి. లక్షల సంఖ్యలో ఉన్న డోక్రా మహిళల సమస్యలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. మీడియాలో స్త్రీలను అసభ్యంగా, అస్లీలంగా చిత్రీకరించడంతో పాటు అందాల పోటీల పేరుతో మహిళలను మార్కెట్ సరుకుగా దిగజారుస్తున్నారు. భారతీయ సమాజంలో స్త్రీలు, బాలికల పైన హింస, అత్యాచారాలు



ఆగాలంటే, కఠినమైన చట్టాలతో పాటు, సామాజిక వ్యవస్థలో మార్పు రావాలి, నయా ఉదారవాదం పెంచి పోషిస్తూ విని మాయ, మనువాద సంస్కృతిపై యుద్ధం చేయాలి, అందుకోసం మహిళలందరూ నడుం బిగించాలి, పిడికిలెత్తి కదలాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరంకుశ వినాశకరమైన విధానాలు కార్మిక మహిళలకు కార్మికులకు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా అఖిలభారత జాతీయ మాసభల్లో తీర్మానం చేయబోతున్నారు. ఉద్యోగ కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుంజనూర్ శశికళ అంజమ్మ వార్డు మెంబర్లు జ్యోతి, శశిరేఖ, అనంతమ్మ, శారదమ్మ, వెంకటమ్మ దేవమ్మ, అమ్రమ్మ నర్మద నాగేశ్వరి అనురాధ, సావిత్రి, అనంతమ్మ, లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వాకిటి వెంకటయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్, అశోక్ మంగలి, వాకిటి అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న.శ్రీ శ్రీ శ్రీ బనద ఎల్లమ్మ దేవి 20.వ జాతర మహోత్సవలకు ఆహ్వానం .



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మంత్రివర్యులు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నిశ్రీ శ్రీ శ్రీ బనద ఎల్లమ్మ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులుమరియు కున్సి గ్రామ పెద్దలుభక్తి, గౌరవం, వినయం, మర్యాదలతో కలిసి ఆత్మీయంగా కలుసుకుని,ఫిబ్రవరి ఒకటో తేదీన జరగనున్న జాతర మహోత్సవం, సాయంత్రం 5:30 నిమిషాలకు నిర్వహించనున్న రథోత్సవ కార్యక్రమానికివిచ్చేసికార్యక్రమాలను శోభింపజేయవల సిందిగాఅత్యంత గౌరవపూర్వ కంగా ఆహ్వానించడం జరిగింది.ఇదే శుభ సందర్భంగా,మాజీ మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి నిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య కూడాప్రత్యేకంగా కలుసుకుని,ఈ పవిత్ర జాతర మహోత్సవం మరియు రథోత్సవ కార్యక్రమాలకుతమ అమూల్య సమయాన్ని కేటాయించి విచ్చేయవలసిందిగాఅత్యంత వినయంతో, గౌరవంతో ఆహ్వానించడం జరిగింది

# బర్త్ డే వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**సిరోల్ జనవరి 25(మన మహతి న్యూస్):** మండలం చింతపల్లి గ్రామంలో జి హెచ్ గార్డెన్ లో జరిగిన బర్త్డే వేడుకల్లో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రామకృష్ణ మనవడు పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.వీరి వెంట మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ చింతపల్లి సర్పంచ్ దిరావత్ వీరన్న,గంధసిరి వెంకన్న, చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేరిపోతుల మహేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కే. జానీయా కుర్ర యాకయ్య చెవుల నరేష్ ఆవుల దొడ్డిశ్రీశైలం చిర్ర అశోక్ రమేష్ పాపారా గడ్డం వెంకన్న దొంతగాని వీరన్న తారవత్ రాజు భూక్యా దేవేందర్ మల్లెపాక వెంకన్న గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

- ఎన్ఈపీ--2020, ఎన్పీఎస్/యూపీఎస్‌ల రద్దు
- పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి
- ఎస్టీఐఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి చావ రవి పిలుపు

**మన మహతి న్యూస్ పాల్వంచ**

ఎన్ఈపీ--2020ను రద్దు చేయాలని, ఎన్?పీఎస్/యూపీఎస్ విధానాలను పూర్తిగా ఎత్తివేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న జరగనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీఐఎఫ్?ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాల్వంచ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి ఎస్?కే యాకూబ్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చావ రవి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం, నూతన జాతీయ విద్యా విధానం--2020ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, పాఠశాలల మూసివేతలు, విలీన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే నేషనల్ పెన్షన్ స్కీమ్, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్?లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ ఈ డిమాండ్ల సాధన కోసం ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న దశల వారీ పోరాటాల్లో భాగంగా ఫిబ్రవరి 5న జరగనున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని




ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ సబ్ కమిటీ కన్వీనర్ టి బాలు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి జి నాగేశ్వరరావు, పాల్వంచ మండల బాధ్యులు జి హరి సింగ్, ఎం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఏ నరసింహారావు, ఎం మల్లికార్జున రావు, ఇంద్రసేనారెడ్డి, ఆఫీస్ బేరర్లు ఎం రాజులు, అంబ్రికా జాదవ్, సత్య శ్రీ, యశోద, గురుకులాల బాధ్యులు సంక్రాంతి రవికుమార్, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, ఎన్ శ్రీను, పాత పాల్వంచ హెచ్?ఎం ఏ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# హాకీ క్రీడ మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవి పల్లి మండలంలోని రామచంద్ర కాలేజ్ మైదానంలో హాకీ క్రీడకు సంబంధించిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా క్రీడల అధికారి పరంధామ రెడ్డి కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో రాష్ట్ర, జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. జిల్లాలోని పలుచోట్ల హాకీ క్రీడాభివృద్ధి అవకాశాలను పరిశీలించాలని క్రీడల అధికారిని సూచించారు. జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు

# సమ్మక్క సారక్క జాతర జరిగే దినాలలో సెలవు ప్రకటించాలి:టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు.

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా కార్యాలయం టీచర్స్ భవన్ నందు జిల్లా అధ్యక్షులు డి మురళీమోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యకలాపాలు నివేదికను ప్రవేశ పెట్టటం జరిగింది. అనంతరం కార్యకలాపాల నివేదికపై చర్చ ఆమోదం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు అతిథిగా పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 28, 29, 30 తేదీలలో మేడారం నందు జరుగుతున్న సందర్భంగా పాఠశాలలకు పిల్ల హాజరు పూర్తిగా తగ్గిపోయే పరిస్థితి ఉన్నది. కావున ఈ జాతర సందర్భంగా పాఠశాలలకు సెలవుల ప్రకటించాలని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన పి.ఆర్.సిని వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని కోరారు. నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని , సిపిఎస్ ను రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ చెల్లించాలని, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు పండిట్, పీఈటీల అప్ గ్రేడేషన్ చేయాలని కోరారు,. గిరిజన సంక్షేమం పరిధిలోని పాఠశాలలకు పాఠశాల గ్రాంటును విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి కిషోర్ సింగ్, జిల్లా కార్యదర్శిలు డి థావురియా, బి




రాము, పి జయరాజు, ఎస్ విజయ్ కుమార్, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ డి దాసు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణానికి మోక్షంమెప్పుడో..

**ఇందుర్తి ఎల్లమ్మ వాగుపై లో లెవల్? వంతెనతో ఇబ్బందులు**



**చిగురుమామిడి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి):** మండలంలోని ఇందుర్తి ఎల్లమ్మ వాగుపై లోలెవల్? వంతెనతో కోహెడ, చిగురుమామిడి మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను, ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు కోరినా హైలెవల్? బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. వర్షాకాలంలో ఎల్లమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వాగుపై ఉన్న లోలెవల్? వంతెన మునిగిపోయి రాకపోకలు నిలిచిపోతాయి. ఈ వాగు మీదుగా కోహెడ– చిగురుమామిడి మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. వర్షా కాలం వచ్చిందంటే చాలు.. రెండు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వర్షాకాలంలో వాగు ఉృతంగా ప్రవాహిస్తున్నప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్? గౌడ్? సందర్శించి వాగుపై హైలెవల్? బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అది కార్యరూపం దాల్చలేదు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనిల ప్రజలు కోరుతున్నారు.
క్రీడలకు సమయాన్ని కేటాయించాలి

: మేడారం మహాజాతర మద్యం వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. జాతరలో మద్యం ప్రియులకు డబుల్? కిక్కు ఎక్కుతోంది. ఎక్కడా లేని విధంగా జాతరలో గిరాకీ ఉండటంతో వ్యాపారులు ఇదే అదనుగా భావించి, రెట్టింపు ధరలకు మద్యాన్ని అమ్ముతున్నారు. వ్యాపారులు సిండికేట్?గా ఏర్పడి ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్? అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతరకు ముందుగా 22 తాత్కాలిక మద్యం దుకాణాల ఏర్పాటు చేసేందుకు ఎక్సైజ్? శాఖ రెండు రోజుల ముందు లైసెన్సులు జారీ చేసింది. తొమ్మిది రోజుల పాటు దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు రోజుకు రూ.9 వేల చొప్పున లైసెన్సు ఫీజును వసూలు చేయనుంది. దీంతో మొత్తం 22 షాపుల నుంచి రూ.17.82 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది.జాతర పరిసర ప్రాంతల్లో ఎక్సైజ్ శాఖ మద్యం అమ్మకాలకు అనుతినిచ్చింది. కాగా గత రెండు నెలల నుంచే జాతర ప్రాంతాల్లో కిరాణం, హోటళు భారీగా వెలిశాయి. ఇందులో మద్యం అమ్మకాలు బహిరంగంగా జరుగుతుండటం ఎక్సైజ్? అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.
లైట్? బీర్?కు రూ.180 ధర ఉండగా రూ.250కి పైగా అమ్ముతున్నారు. స్ట్రాంగ్? బీర్? అయితే రూ.250 నుంచి రూ.290 మధ్యలో విక్రయిస్తున్నారు.
విస్కీ క్వార్ట్?ర్?పై రూ.50 పెంచి విక్రయిస్తున్నారు. అదేవిధంగా దాదాపుగా అన్ని దుకాణాల్లో మద్యం సీసాల మూతలు తొలిగించి ఇస్తున్నట్లు తెలిసింది. మద్యం వ్యాపారుల తీరుతో చిరు వ్యాపారులు, మందుబాబుల మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటుంది.
అధికారుల కుమ్మక్కు : సిండికేట్?గా మారిన వ్యాపారులు జాతరలో అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఇలాంటి చర్యలను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్? అధికారులు టార్గెట్? వేటలో పడ్డారనే విమర్శలు వస్తున్నాయి. మద్యం విక్రయాల జోరును అధికారులు అనుకూలంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే ఉన్నాయి. వ్యాపారులతో కుమ్మక్కైన అధికారులు ఏ ధరలకు విక్రయించినా పట్టించుకోవడం లేదు. టార్గెట్?ను పూర్తి చేయాలనే ఆంక్షలను ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులకు, సిబ్బందికి విధించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనినే అదనుగా తీసుకుని మద్యం వ్యాపారులు బెల్ట్? షాపుల నిర్వాహకులకు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయి. గత రెండు నెలల్లో రూ. 1.40 కోట్లకు పైగా అమ్మకాలు జరిగగాయంటే అసలు జాతరప్పుడు ఏ మేరకు అమ్మకాలుంటాయో ఊహించుకోవచ్చు.భక్తుల రద్దీతో వ్యాపారులకు అధిక లాభం : మరోవైపు ఈ మహాజాతరలో పర్యాటకులు, భక్తులు సామగ్రి ధరలను చూసి దిగ్భ్రాంతికి చెందుతున్నారు. వ్యాపారులు జాతరను అదనుగా చేసుకుని వాటర్ బాటిల్? నుంచి మొదలుకొని విడిది చేసే సత్రాల వరకు ఆ ధరలను అమాంతం పెంచేశారు. దేశంలోని నలుమూలల నుంచి భక్తులు వస్తారు. కాగా వారికి సామగ్రి తప్పనిసరి కావడంతో వ్యాపారులు నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చేసేదేంలేక భక్తులు అధికరేట్లకు కొనుగోలు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు త్వరగా దేవతల దర్శనం చేసుకుని గమ్యస్థానాలకు వెళ్లాలనే ఆలోచన ఉండటంతో వ్యాపారులతో బేరమాడాలనే ఆలోచన చేయడం లేదు. నీళ్లు, కొబ్బరికాయలు, బెల్లం, మ్మల ధరలన్నీ సుమారుగా రెట్టింపయ్యాయి.చర్యలు తీసుకోని అధికారులు : మరి కొందరు దైవ సన్నిధిలో ఖర్చులకు వెనుకాడకూడదనుకుంటూ చెప్పిన ధరలకే కొనుగోలు చేస్తున్నారు. ఈ మహాజాతర వ్యాపారులకు కలిసొస్తుంది. ఇవన్నీ తెలిసిన అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ మేరకు మేడారానికి వచ్చే భక్తులు ముందుగా వెళ్లిన వారి నుంచి సలహాలు తీసుకోవడం మంచిది. పూజా సామగ్రి, ఆహార పదార్థాలు వెంట తీసుకెళ్లడమే మేలు. భక్తులకు కావాల్సిన వస్తువులను ముంద

# సంగారెడ్డి ఫసల్ వాది విద్యా పీఠానికి సీఎం రేవంత్ రెడ్డి ని తీసుకువస్తా.

- రఘురామ కృష్ణంరాజు గారు చంద్రబాబు ను తీసుకురావాలని కోరుతున్న.
- రథ సప్తమి సందర్భంగా పాప నాశ వ్రతం.
- ముఖ్య అతథులుగా పాల్గొన్న జగ్గారెడ్డి, ఏపి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు.

**సంగారెడ్డి, జనవరి 25,మన మహతి న్యూస్ :**

సంగారెడ్డి మండలం ఫసల్ వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఆదివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రథసప్తమిని పురస్కరించుకొని 1,671 మంది మహిళలతో భారీస్థాయిలో పాపనాశ వ్రతాన్ని నిర్వహించారు. మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,



టీపిసిసి జనరల్ సెక్రటరీ తోపాజి అనంత కిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పాపాలను హరింపజేసే ఈ వ్రతం లోక కళ్యాణార్థం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. ఈ కార్యక్ర



మంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్ పాల్గొన్నారు

# అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ చే అట్టహాసంగా.

- కే. గంగాధర్ గోల్డ్, డైమండ్ షోరూం ప్రారంభం.

**సందడి చేసిన మిరాయి చిత్రం కథానాయక రితిక నాయక్**

**మన మహతి న్యూస్ నిజామాబాద్ మండల ప్రతినిధి జనవరి 26: -**

ఆదివారం రోజు నిజామాబాద్ లోని కపిల హోటల్ ఎదురుగా స్థానిక హైదరాబాద్ రోడ్డు నందు, కే. గంగాధర్ గోల్డ్, డైమండ్ నూతన షో రూమ్ రెండవ బ్రాంచ్ ను నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అట్టహాసంగా ప్రారంభించారు. కాగా ఈ సందర్భంగా నూతన షో రూమ్ ప్రారంభోత్సవానికి ఇటీవల విడుదలైన మిరాయి చిత్రం కథానాయక రితిక నాయక్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఇంకా ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తన ఆటపాటలతో సందడి చేశారు, మరియు ఈ యొక్క నూతన జువెలరీ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్




సూర్యనారాయణ గుప్తా రిబ్బన్ కటింగ్ ద్వారా ఈ యొక్క కే. గంగాధర్ గోల్డ్, డైమండ్ షోరూం ప్రారంభించారు, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ నిజామాబాద్ నగరము నానాటికి వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా వస్త్ర వ్యాపారంలోనూ మరియు నగల వ్యాపారంలోనూ నిజామాబాద్ నగరంలో అనేక కార్పొరేట్ షోరూంలు ఏర్పాటు అవుతున్నాయని అయితే ఈ యొక్క కార్పొరేట్ నగల షోరూమ్ లకు దీటుగా నిజామాబాద్ నగరంలోనే నగల వ్యాపారంలో పాతదైనా మరియు గత 50 ఏళ్లుగా సేవలందిస్తున్న కే గంగాధర్ జ్యువెలర్స్ యజమాన్యం ఈ విధంగా కార్పొరేట్ స్థాయిలోనే తన రెండవ షోరూమ్ ను ఏర్పాటు చేయడం అనేది గొప్ప విషయం అని ఇందుకు వారు తమ వ్యాపారంలో కస్టమర్ల పట్ల విలువలను పాటించడమే రహస్యం అని నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశేష జన సందోహం మధ్య జరిగిన ఈ యొక్క నూతన షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, కే. గంగాధర్ జువెలర్స్ యజమాని రాజేంద్రతో పాటు, షో రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగం విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలి: స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్

**భావి భారత పౌరులకు ఆదర్శంగా నేటి విద్యార్థులు ఉండాలి**

**మన మహతి న్యూస్ పాల్వంచ**

ఆదివారం నాడు పాల్వంచ మండలంలోని ఉల్వనూరు ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఆశ్రమం పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ తాండ్ర మధుకర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ముందుగా రాజ్యాంగం విలువలు అంశంపై చర్చించారు. అంబేద్కర్ ఆలోచనలో పే బ్యాక్ టు ద సొసైటీ, టైము టాలెంట్ ట్రెజరర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తులో అభివృద్ధిలోకి వచ్చిన అనంతరం సమాజానికి ఎంత కొంత సేవాచారిని అన్నారు. రేపటి భావి భారత పౌరులైన విద్యార్థులు భవిష్యత్ తరాల వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు, స్వతంత్ర సమరయోధుల మరియు అంబేద్కర్ చిత్రపటాలు, వాల్ క్లాక్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి వార్డెన్ వీరు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్)

**టిఆర్టిఎఫ్ ఉమ్మడి వరంగల్ సమావేశం**

**పత్రిక ప్రచురణార్థం**

**ఏపీ తరహాలోనే తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు వర్తింపజేయాలి**

హనుమకొండలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (౧=ఖీ) ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ మరియు రాష్ట్ర సంఘ చీఫ్ పాటర్న్ లక్కిరెడ్డి సంజీవరెడ్డిలు మాట్లాడుతూ, ఉపాధ్యాయులందరికీ సమానమైన హక్కులు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఒకే నియామకం -- ఒకే హక్కు నినాదంతో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను '010' పరిధిలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే జీవో 23 (+.ా.వీం.చీశీ.23) ద్వారా మోడల్ స్కూల్ టీచర్లను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకువస్తూ, వారిని '010' శాలరీ హెడ్ కిందకు చేర్చిందని వారు గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే నియామక ప్రక్రియ ద్వారా ఎంపికైన తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కూడా అదే విధమైన ఉత్తర్వులను ఇక్కడ తక్షణమే అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు సైతం లోకల్ కేడర్?గా మారిన నేపథ్యంలో, ఉపాధ్యాయులందరికీ ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల (ఖ+దీ౨) ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, వారి సమ్మె కాలపు వేతనాలను తక్షణమే విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. బాధ్యతలు సమానంగా ఉన్నప్పుడు హక్కులు వేర్వేరుగా ఉండటం రాజ్యాంగ విరుద్ధమని, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరినీ ఒకే




గొడుగు కిందకు తీసుకువచ్చి సమాన పనికి సమాన వేతనం మరియు సామాజిక భద్రత కల్పించాలని కటకం రమేష్ పేర్కొన్నారు. న్యాయబద్ధమైన హక్కులను సాధించే వరకు టి.ఆర్.టి.ఎఫ్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉభయ రాష్ట్రాలకు కో కన్వీనర్ డి విష్ణుమూర్తి,ఉమ్మడి జిల్లాలోని రాష్ట్ర బాధ్యులు నరేంద్రనాయక్, జిల్లాల(హన్మకొండ,వరంగల్,జయశంకర్,జనగాం,మహబూబాబాద్,ములుగు) అధ్యక్ష, కార్యదర్శులు, రాజబాబు రావు, శ్రీనివాస్ నాయక్, కిషన్ ,రాజు గౌడ్ ,పెండెం మధుసూదన్ కె.రవీందర్, కె శ్రీనివాస్,రమేష్ బాబు,వి సత్యనారాయణ, భూక్య కిరణ్ నాయక్ మరియు జిల్లాల కార్యవర్గ సభ్యులు రవీందర్ నాయక్, సూ రవి తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్. ఉమ్మడి వరంగల్ జిల్లా

# ఏకశిల గ్రూప్ చైర్మన్ డా. గౌరు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏకశిల జూనియర్ కళాశాల స్పార్క్లింగ్ సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.

**ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు**






**హనుమకొండ జిల్లా జనవరి 25 న్యూస్**

మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య కీలకమైనది, ఉత్తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే దశ అని, విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కావద్దని ఉపదేశించారు. కళాశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను గౌరవిస్తూ ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని దాన్ని సాధించడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్య అతిథి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమయానికి ఉన్న ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి నిమిషాన్ని ఒక వరంగా భావిస్తూ, సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులు కనులవిందైన నృత్యాలతో కార్యక్రమాన్ని అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి మరియు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# కథ విందువా.. నా కథ విందువా!



సంక్రాంతి సెలవుల్లో అక్కా, నేనూ మాత్రమే కాదు, పెండ్యాల నుండి ఇంద్రాణి కూడా వచ్చింది. వాళ్లిద్దరూ రోజూ కాలేజీలో కలుస్తూనే ఉంటారు గానీ, నేను మళ్లీ ఎండాకాలం సెలవుల దాకా కలవను కదా! అని వచ్చి ఓ పదిరోజులుందినేను తనను ఎప్పుడూ 'అక్కా' అని పిలవలేదు. త్క 'ఇందూ' అంటే నేను ' ఇంద్రాణీ' అని పిలిచేదాన్ని. మేము చాలా స్నేహంగా ఉండేవాళ్లం. ముచ్చట్లు, నవ్వులు, ఆటలు, అల్లరి... చెప్పలేనంత హడావుడిగా వుండేది. ఓ రోజు హై స్కూల్లో వాళ్ల క్లాస్?మేట్? వెంకటేశ్వర్లు మా ఇంటికి వచ్చాడు. మా ఇంటికి ఏ మగపిల్లలు వచ్చినా నాన్న ఎలాంటి అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం చేయడం గానీ, గూఢచారి పనులు చేయడం గానీ జరిగేది కాదు. అమ్మ కూడా వాళ్లు వెళ్లిపోయినాక మాత్రమే విషయమేమిటి అని తెలుసుకునేది.

ఇంతకూ వెంకటేశ్వర్లు ఓ కథ రాసి పట్టుకొచ్చాడు. వస్తూనే 'సంధ్యారాణీ! నేనొక కథ రాసిన! ఒకసారి చదివి కొంచెం ఫెయిర్? చేసి పెడుతవా?' అని అడిగాడు. ఇంద్రాణిని చూసి 'ఓ, నువ్వు గూడ ఇక్కడ్నే ఉన్నవా? ఇద్దరిట్ల ఎవరన్న రాసి పెట్టుండి' అన్నాడు. వెంకటేశ్వర్లు క్లెవర్? స్టూడెంట్?. నాకు వెంటనే ఆ కథేమిటో చదవాలనిపించింది. కానీ, అతను నన్నూ, నా కథలు చదివే నైపుణ్యాన్నీ ఏ మాత్రం గుర్తించకుండా నన్నొక బచ్చా ( బచ్చీ అనాలేమో కదా!) లాగా చూసి ఏ మాత్రం లెక్కజేయకపోవడం నాకు నచ్చలేదు. ఇంద్రాణి అప్పటికే కథ చదవడం మొదలు పెట్టింది కూడా. 'ఏడ జైన్? అయినవ్??' అని నా శ్రేయోభిలాషిలా నన్ను అడిగాడు వెంకటేశ్వర్లు. 'హైదరాబాద్?'అని నేను చెప్పాను. 'హైద్రాబాదుల ఏడ?' అన్నాడు. 'రెడ్డి కాలేజ్?' చెప్పాను.

'అంటే కో ఎడ్డా?' అని చాలా కంగారుపడ్డాడు. 'కాదు, విమెన్స్? కాలేజీ' అన్న! 'గదే చూస్తాన, రెడ్డి కాలేజి అంటే గరల్స్?ది అనిపిస్తలేదు. మీ అక్కను ఉమెన్స్? కాలేజీల ఏసి నిన్ను గట్ల జేస్తరా అనుకుంటాన' అన్నాడు ఏదో ప్రమాదం తప్పిపోయినట్టుగా. 'అయిన సుత గంత దూరం ఎందుకు పోయినవ్??' అన్నాడు మళ్లీ. 'మరి హైద్రాబాదు గక్కడ్నే ఉన్నది, ఏం జేద్దాం?' అన్నాను నేను. 'గట్ల గాదు, మీ అక్క హన్మకొండ, నువ్వు హైద్రాబాదు ఉండేదానికంటే ఇద్దరు హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్? జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.

ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్?స్టోరీలా?

పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్??' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్? రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్? ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్? ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్?! అయినా గూడ గా పాత బ్లాక్? అండ్? వైట్? సిన్మా ఎందుకు? కొత్త కలర్? సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.

ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్? బాగుంటది. నా రైటింగ్? అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్? చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్? జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ కాపీకథ కాకుండ కొత్త కథ ఏదన్న రాయి, చదివి చెప్పుతం' అన్నది.

'అది గాక నీ కథల లాజిక్? గూడ మిస్? అయ్యింది' అని అక్క అనగానే వెంకటేశ్వర్లు రోషంగా 'కథలల్ల లాజిక్? ఏముంటది? కథటేనే ఊహించి పుట్టిచ్చుడు గద!' అన్నాడు.

'అవునుగానీ, నీ కథల హీరో, హీరోయిన్? ఒక్కూరోళ్ళే! హీరోయిన్? చదువు కొరకు సిటీకి పోతె హీరో కూడా చదువుకునేటందుకు అదే సిటీకి పొయ్యి ఇల్లు కోసం ఎతుక్కుంటు హీరోయిన్? తండ్రిని కలిసి ఆయన చెప్పంగనే వీళ్లింట్ల అవుట్? హౌస్?ల వుంటడు. హీరో, హీరోయిన్? తరువాత ప్రేమించుకుంటరు! అది వేరే సంగతి గానీ, మరి ఒక్కూరోళ్లు అయినపుడు మొదలు చూసినపుడు వాళ్ల నాన్నకు తెలువకుంటే మానే గాని, హీరోయిన్? ఆ హీరోను గుర్తుపట్టదా?!దాన్నే లాజిక్? లేకపోవుడు అంటరు' అని వివరించింది అక్క.

'అయితె ఇది చిరంజీవులు, మంచి మనసులు మిక్సింగ్? అన్నట్టు. లేకపోతె ఫస్ట్? సగం ఓన్? కథ కావొచ్చు. అంతేనా?' అన్నది ఇంద్రాణి. అంత డైరెక్ట్? గా అటాక్? చేసేసరికి తట్టుకోలేక ఆ కథ రాసిన పేపర్లు అడిగి తీసుకుని వెంకటేశ్వర్లు ఒకటే పరుగు ! అయితే వారం రోజులకే మేము ఊహించని ఒక సంఘటన జరిగింది.

# నాంపల్లి అగ్నిప్రమాదం కేసు.. ఫర్నిచర్ షాపు యజమాని అరెస్ట్



**హైదరాబాద్, జనవరి 25:** నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ దుకాణంలో నిన్న (శనివారం) అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. నాలుగు అంతస్తుల భవనంలోని సెల్లార్?లో ఉన్న ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. దుకాణంలో పని చేస్తున్న సుభాన్??పుర నివాసి మహ్మద్ ఇంతియాజ్, శాస్త్రిపురం ప్రాంతానికి చెందిన సయ్యద్ హబీబ్?లతోపాటు సెల్లార్?లో చిక్కుకున్న ప్రవీణ్, అఖిల్, బీబీలు మృత్యువాతపడ్డారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న అబిడ్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫర్నిచర్ షాపు యజమాని సతీష్ బచాస్?ను అరెస్ట్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సతీష్ సెల్లార్?లో ఫర్నిచర్ షాపు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సతీష్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని నిర్ధారించారు. నిందితుడిని అబిడ్స్? పోలీసులు రిమాండ్?కు తరలించారునాంపల్లి స్టేషన్ రోడ్డులోని హిందీ ప్రచార్?సభ భవనం పక్కన సాయి విశ్వాస్ ఛాంబర్స్ అనే ఐదంతస్తుల భవనం ఉంది. భవనం సెల్లార్?లో బచ్చాస్ ఫర్నిచర్ దుకాణం ఉంది. దుకాణంలో సుమారు 22మంది పని చేస్తున్నారు. యాదయ్య అనే వ్యక్తి వాచ్?మెన్?గా విధులు నిర్వర్తిస్తున్నాడు. తన భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ప్రణీత్(11), అఖిల్?(7)తో కలిసి సెల్లార్?లోనే నివాసం ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి కంటైనర్?లో చైనా నుంచి భారీగా ఫర్నిచర్ వచ్చింది. ఫర్నిచర్?ను రెండు సెల్లార్లలో భద్రపరిచారు. శనివారం ప్రణీత్, అఖిల్?లు స్కూలుకు వెళ్లకుండా ఇంటిలోనే ఉండిపోయారు. తల్లిదండ్రులు పనిమీద బయటకు వెళుతూ.. సెల్లార్?లోనే ఆడుకోమని వారికి చెప్పారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో రెండు సెల్లార్లలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పొగలు రావటం గమనించిన కొంతమంది ఫర్నిచర్ షాపు సిబ్బంది బయటకు పరుగులు తీశారు. మహ్మద్ ఇంతియాజ్, సయ్యద్ హబీబ్, బీబీ అనే వృద్ధురాలు లోపల చిక్కుకుపోయారు. బీబీని కాపాడ్డానికి ప్రణీత్, అఖిల్? లోపలికి వెళ్లారు. మళ్లీ తిరిగిరాలేదు. మంటల్లో కాలి ఐదుగురు చనిపోయారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com